విద్యా సంస్థలు పరిశుభ్రతను పాటించాలి

- మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రతి పాఠశాలలు, కళాశాలలు పరిశుభ్రతను పాటించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని వివిధ విద్యా సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థలు పరిసరాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. తద్వారా దోమలను అరికట్టవచ్చునని సూచించారు. విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు, వ్యక్తిగత శుభ్రత, ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కార్యక్రమాలు క్రమం తప్పకుండా ఏర్పాటు చేయాలని యజమానులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున, వార్డు పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఒపిఎస్ ఇచ్చేవారికే ఓటు : యుటిఎఫ్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ అనంతరం సమాజంలో గౌరవప్రదంగా జీవించడానికి పాత పెన్షన్ విధానం అవసరమని, అలాంటి పాత పెన్షన్‌పై రాజకీయ పార్టీల వైఖరేంటో తెలపాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, షేక్‌జాబిర్ అన్నారు. బుధవారం రాయచోటిలోని ప్రధాన తపాలా కార్యాలయం వద్ద అన్ని రాజకీయ పార్టీల రాష్ట్ర అధ్యక్షులకు పోస్ట్ కార్డు పంపించడం ద్వారా తమ డిమాండ్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ భవిష్యత్తును నిర్ణయించేది తాము ఎన్నుకున్న నాయకులే అయినా తమ సమస్యలు పరిష్కరించ లేనప్పుడు వారి రాజకీయ భవిష్యత్తును నిర్ణయించేది కూడా తమ ఓటే అనే విషయం గుర్తుంచుకోవాలని తెలిపారు. అందుకే ఓట్ ఫర్ ఒపిఎస్ నినాదంతో యుటిఎఫ్ ఉద్యమం చేస్తూ పాత పెన్షన్ ఇస్తామని ఏ రాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలో చేర్చి అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం చేస్తామని హామీ ఇస్తారో వారికే మా ఓట్లు, మా కుటుంబ సభ్యుల ఓట్లు వేస్తామని చెప్పారు. పాత పెన్షన్‌పై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పి మడమ తిప్పారని ఎటువంటి హామీలు ఇవ్వని అనేక రాష్ట్రాలు పాత పెన్షన్ పునరుద్ధరిస్తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న ప్రస్తుత తరుణంలో పాత పెన్షన్ పునరుద్ధరిస్తూ ఉత్తర్వులు ఇవ్వడానికి ఈ ప్రభుత్వానికి అవకాశం ఉందని, ఉద్యోగ, ఉపాధ్యాయులపై మొండిగా ముందుకు వెళుతూ న్యాయబద్ధమైన సమస్యను పరిష్కరించపోతే ఈ ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఏ రాజకీయ పార్టీ అయితే పాత పెన్షన్ పై స్పష్టమైన హామీ ఇస్తుందో ఆ పార్టీకే మా మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో సహాధ్యక్షులు శివారెడ్డి, జిల్లా కోశాధికారి బి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శులు అక్రమ్ భాష, శ్రీధర్ రెడ్డి, దావూద్, రాష్ట్ర కౌన్సిలర్ శివారెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ప్రసాద్, విశ్వనాథ్‌రెడ్డి, రాయచోటి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హఫీజుల్లా, రాజా రమేష్, కోశాధికారి రెడ్డి బసయ్య, సుండుపల్లె మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.శంకరయ్య, శశికిరణ్, చిన్నమండెం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, సహాధ్యక్షులు కిఫాయతుల్లా వీరబల్లి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగార్జున, అమీన్, పీలేరు మండలం ప్రధాన కార్యదర్శి వేణు గోపాల్, కృష్ణమూర్తి, గాలివీడు మండల అధ్యక్షుడు రియాజ్ పాల్గొన్నారు.

పోస్టు కార్డులను చూపిస్తున్న యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

రాజంపేటలో రసవత్తర పోరు



టిడిపి టికెట్ రేసులో బత్యాల, రాజు, గంటా

ఐవిఆర్ఎస్ సర్వేలో పోటాపోటీగా నేతలు

టిడిపి కేడర్‌లో ఉత్కంఠ

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

రాజంపేట టిడిపిలో రసవత్తర రాజకీయం నడుస్తోంది. ప్రతిపక్ష టిడిపి టికెట్ రేసులో అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్‌రాజు, పారిశ్రామికవేత్త గంటా నరహరి నిలిచారు. 2019 సార్వత్రిక ఎన్నికల దగ్గర నుంచి బత్యాల రాజంపేట టిడిపి ఇన్‌ఛార్జిగా కొనసాగుతున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి గాలి బలంగా వీచడంతో ఆయన ఓటమిని చవిచూశారు. అప్పటి నుంచి టిడిపి ఇన్‌ఛార్జిగా నియోజకవర్గ రాజకీయాన్ని చురుకుగా నడిపిస్తున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో టికెట్ రేసులో నిలిచారు. ఈయనతో పాటు 2019 సార్వత్రిక ఎన్నికల్లో విద్యావేత్త జగన్మోహన్‌రాజు టికెట్ రేసులో నిలిచారు. రాజకీయ సమీకరణల నేపథ్యంలో టికెట్ లభించ లేదు. అయినప్పటికీ నిరాశ చెందకుండా పార్టీకి సేవలందించారు. రాజంపేట పార్లమెంట్ అధ్యక్షునిగా నియమితులయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో రాజంపేట టిడిపి టికెట్ ఆశావహుల్లో పోటాపోటీగా నిలిచారు. టిడిపి టికెట్ రేసులో వీరి మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో తిరుపతికి చెందిన పారిశ్రామికవేత్త గంటా నరహరి టికెట్ రేసులోకి దూసుకురావడంతో ఉత్కంఠ భరిత ముక్కోణపు పోటీ నెలకొంది. రాజంపేట అసెంబ్లీ బరిలో దశాబ్దాలుగా రెడ్డి, బలిజ సామాజిక వర్గాలకు చెందిన నేతలు నాయకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. కొత్తగా రాజు సామాజికవర్గానికి చెందిన విద్యావేత్త ఎన్నికల బరిలో నిలవడంతో ఎనలేని ఉత్కంఠ నెలకొంది. పిఆర్‌పి రంగ ప్రవేశం చేసినప్పటి దగ్గర నుంచి రాజుల సామాజికవర్గం ఎన్నికల తెరపైకి రావడం తెలిసిందే. తాజా సార్వత్రిక ఎన్నికల్లో బలమైన ఆశావహుల్లో ఒకరుగా మారడం మారనున్న రాజకీయ చిత్రానికి అద్దం పడుతోందనే వాదన వినిపిస్తోంది. రెండ్రోజులుగా ప్రతిపక్ష టిడిపి తరుపున పలు సర్వేలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. ఐవిఆర్ఎస్ సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలో రాజంపేట అసెంబ్లీ ఇన్‌ఛార్జి బత్యాలకు పోటా పోటీగా రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి జగన్మోహన్‌రాజు నిలిచినట్లు తెలుస్తోంది. వీరితోపాటు గంటా పోటీలో నిలిచినట్లు సమాచారం. ఈయన సైతం ప్రజల్లో విస్తృతంగా తిరుగుతూ ప్రజాహిత కార్యక్రమాల్లో చురుకుగ్గా పాల్గొనడంతో త్రిముఖ పోటీ నెలకొంది. అధికార వైసిపి రాజంపేట సమన్వయకర్తగా జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డిని నియమించడం, సిట్టింగ్ ఎమ్మెల్యే సోదరునికి రాజ్యసభ పదవిని కట్టబెట్టడం వంటి రాజకీయ పరిణామాలను వేగవంతం చేసిన సంగతి తెలిసిందే. రాజంపేట టిడిపి టికెట్‌ను సత్వరమే ప్రకటించాల్సిన అవసరం ఉందనే వాదన వినిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాజంపేటలో టిడిపి గెలుపునకు సానుకూల అవకాశాలు నెలకొనడంతో ఆశావహుల్లో ఆశలు పెరిగిపోయాయి. అధికార పక్ష నాయకత్వానికి ధీటుగా ఆర్థిక, రాజకీయ, సామాజిక, మేధోపరమైన స్ఫూర్తిదాయకంగా ఎదుర్కోగలిగే నాయకుల్ని ఎన్నికల బరిలో నిలిపి తేనే ప్రయోజనం లభించే అవకాశం ఉంది.

పక్కాగా ఇవిఎం, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్లు : కలెక్టర్

ఇవిఎం, కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-రాయచోటి

సార్వత్రిక ఎన్నికలు 2024కు సంబంధించి పోలింగ్ అనంతరం ఇవిఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం అనువైన స్థలాన్ని ఎంపిక చేయటంలో గల అవకాశాలు, సాధ్యాసాధ్యాల అంశాలపై బుధవారం అధికారులతో కలిసి స్థానిక శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాల, జూనియర్ కళాశాలలను కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల మ్యాపులను, కళాశాల విస్తీర్ణం, కళాశాలలోని తరగతి గదులు, లేబరేటరీలు, మొదటి అంతస్తులో గల రూములను విస్తృతంగా కలియతిరిగి పరిశీలించారు. ఇందులో భాగంగా ఇవిఎంల భద్రత, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యాల అవకాశాలపై అధికారులతో చర్చించారు. కాలేజీకి సంబంధించిన పూర్తి సమాచారంతో ప్రతి గదిని గుర్తించగలిగేలా పేర్లతో సహా స్పష్టమైన మ్యాపును రూపొందించి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కాలేజీ యాజమాన్యంతో చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సర్వే శాఖ జిల్లా అధికారి జయరాజ్, ఆర్అండ్‌బి ఇఇ సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సాయి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, అసిస్టెంట్ డైరెక్టర్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ సమ్మెను విజయవంతం చేయండి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మోడీ విధానాలు దేశానికే ప్రమాదమని, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక, రైతు, వ్యవసాయ సంఘాల ఆధ్వర్యంలో 16న శుక్రవారం జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలు రవికుమార్, ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.ఎస్.రాయుడు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర కోరారు. బుధవారం ఎఐటియుసి కార్యాలయం వద్ద భారత్ బంద్, పారిశ్రామిక సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతోన్మాద విధానాలు రైతుల పాలిట ఉరితాళ్లుగా మారి ఐదేళ్లలో మూడు లక్షలమంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మోడీ తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌ల మూలంగా పరిశ్రమల్లో సంపద సృష్టించే కార్మికులను ఏ హక్కులు లేని బానిసలుగా మార్చాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర సంస్థలలో 23 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నా.. దేశంలో యువత ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలి పోయారని విమర్శించారు. ప్రతిరోజు దేశంలో మహిళలపై అత్యాచారాలు నిత్యకృత్యాలుగా మారాయని పేర్కొన్నారు. దళితులను, గిరిజనులను, మైనార్టీలను రెండవ తరగతి పౌరులుగా మార్చేందుకు నిత్యం బిజెపి ఐటి సెల్, మోడీకోసం భజన చేసే మీడియాలో విష ప్రచారం నిర్వహించబడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ తీసుకొచ్చిన జిఎస్‌టితో ప్రతిరోజూ ధరలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో బికెఎంయు నియోజకవర్గ కార్యదర్శి బి.నరసింహులు, గిరీష్, రాఘవేంద్ర, సుంకయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

విద్యార్థులతో మాట్లాడుతున్న డిఇఒ శివప్రకాష్‌రెడ్డి

'పది' విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలవాలి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు అందరూ రాబోయే పదో తరగతి పరీక్షలలో ప్రథమ స్థానంలో నిలవాలని జిల్లా విద్యాశాఖ అధికారి యు.శివ ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చెన్నముక్కపల్లి జెడ్పీహైస్కూల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ ప్రథమ స్థానంలో ఉత్తీర్ణులు కావాలని, ప్రభుత్వ పాఠశాలలు అన్ని మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. బైజుస్, ప్యానెల్ బోర్డు యూజెస్, టాబ్లను అందరూ చక్కగా వినియోగించుకోవాలని తెలియజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను పిలిచి డిక్షనరీ ఏ విధంగా వినియోగిస్తున్నారు .డిక్షనరీ లో పదాలను నేర్చుకునే విధానాన్ని చక్కగా తెలియజేశారు. ఉపాధ్యాయులు పనితీరు పాఠశాల వాతావరణం చక్కగా ఉందని తెలియజేశారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రాబోయే నెల రోజుల్లో ఎస్ఎస్ పబ్లిక్ ఎగ్జామినేషన్ ఉంది గనుక చక్కటి అవగాహన కల్పిస్తూ వారికి ఉత్తీర్ణత శాతాన్ని, పెంచవలసిందిగా తెలియజేశారు. నాడు-నేడు పాఠశాలలోని పనులను పరిశీలించారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానాన్ని సాధించాలని తెలియజేశారు. విద్యార్థులు ప్రతిభా పాటవాలను పెంచుకుంటూ నేర్చుకుంటూ ఉండాలని తెలియజేశారు. ఎఫ్ఎ3 పరీక్షలలో 120 మార్కులకు గాను మొదటి స్థానం వచ్చిన వారికి టాపర్స్ విత్ సెల్ఫీ తీసుకున్నారు. ఉపాధ్యాయులు అందరూ కలిసి పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి కావలసిన చర్యలు చేపట్టాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మె కాలపు వేతనం చెల్లించాలి : 'సిటు'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

తమ న్యాయమైన డిమాండ్ల కోసం గతంలో మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెకు సంబంధించిన వేతనంతో పాటు పండుగ బోనస్ చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ కల్లబొల్లి మాటలతో సమ్మెను విరమింపజేసి ప్రభుత్వం నేడు కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ రాంబాబు సత్వర చర్యలు చేపట్టి కార్మికులకు వెంటనే సమ్మె కాలపు వేతనం చెల్లించేలా చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో అధికారుల తీరుపై కూడా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వేతనాల సాధన కోసం గురువారం మున్సిపల్ కమిషనర్‌తో రాయబారం, శుక్రవారం ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్.ఓబయ్య, కార్మికులు రమణ, సురేష్, సాలమ్మ, పెంచలయ్య, మధు, ప్రమీల పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

రసాయన ఎరువులతో తక్కువ దిగుబడి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

పంట సాగులో రసాయన ఎరువులు అధికంగా వాడడం వలన ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవ్వడమే కాకుండా భూసారం తగ్గిపోయి పంట దిగుబడులు తగ్గిపోతాయని నవభారత్ ఫెర్టిలైజర్స్ ఫీల్డ్ ఆఫీసర్ కె. సుదర్శనాచారి తెలిపారు. మండల పరిధిలోని తాళ్లపాక, బోయినపల్లి, ఊటుకూరు గ్రామాలలో వారు బుధవారం రైతు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు రైతులకు సేంద్రియ ఎరువుల వినియోగం గురించి వివరించారు. సేంద్రియ ఎరువుల వాడటం వలన పెట్టుబడులు తగ్గించవచ్చునని, అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు. రైతులకు అందించే సేంద్రియ ఎరువులు అధిక పూత, దిగుబడులను ఇస్తాయని తెలిపారు. జీవన ఎరువులు పంటకు భూమిలోని మిత్ర పురుగులు సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావలసిన పోషకాలు అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఎండిఇ.సురేష్, టిఎం.గంగా ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : 'ఆకేపాటి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని జడ్‌పి చైర్మన్, వైసిపి అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. బుధవారం పురపాలక కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రాంబాబు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలోనూ, సచివాలయాల పరిధిలోనూ వైద్య సిబ్బందిచే ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం ప్రజలకు ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రిరవి, కౌన్సిలర్లు, వైసిపి నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మదనపల్లి : ఆరోగ్యశ్రీ కార్డులు పేదలకు వరమని మదనపల్లె వైసిపి ఇన్‌ఛార్జి నిసార్ అహ్మద్ అన్నారు. పట్టణంలోని 11, 12వ వార్డులో ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వార్డ్ కౌన్సిలర్లు జింకా వెంకటాచలపతి, జింక రాధమ్మ ఆధ్వర్యంలో లబ్దిదారులకు ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ అజాం, కౌన్సిలర్ లు చంద్రశేఖర్,రాజేష్, శీన,ఖాజా, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు ఇర్ఫాన్ ఖాన్, గుండ్లూరు రఫీ, పసుపు రవి పాల్గొన్నారు.

అధునాతన హంగులతో జడ్‌పి కార్యాలయ నిర్మాణం

జడ్‌పి కార్యాలయానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే, జడ్పీ చైర్మన్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అధునాతన హంగులతో జిల్లా పరిషత్ కార్యాలయాన్ని నిర్మిస్తామని జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష అన్నారు. బుధవారం పట్టణంలోని సుండుపల్లె రహదారి మార్గంలో జడ్‌పి కార్యాలయ భవన సముదాయ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన తరువాత రాయచోటిలో అన్ని విధాల అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుచున్నాయన్నారు. జిల్లా ఏర్పడి 20 నెలలు అవుతోందన్నారు. పలు శాశ్వత కార్యాలయాల భవన నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయని, మరికొన్ని పనులు ముమ్మరంగా జరుగుచున్నాయన్నారు. జెడ్‌పి కార్యాలయ భవన సముదాయ నిర్మాణాలను 11 ఎకరాలలో చేపడుతున్నామన్నారు. రూ.1.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని, చిత్తూరు జెడ్‌పి నుంచి మరో రూ.కోటి నిధుల మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. పెద్ద సభాభవనం, క్యాంపు ఆఫీసు, ప్రహరీ తదితర నిర్మాణాలను చేపడతామన్నారు. ఇటీవలనే ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌కు రూ.వంద కోట్ల నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభమవు తాయన్నారు. పట్టణం నాలుగుదిశలు అభివృద్ధి చెందుతోందన్నారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి, స్టేట్ సివిల్ సప్లైస్ డైరెక్టర్ పోలుసుబ్బారెడ్డి, ఎపిఐఐసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపిలు మిట్టపల్లె యదుభూషన్‌రెడ్డి, రవి శంకర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా సంఘ సభ్యుడు దిన్నెపాడు రవిరాజు, కో-ఆప్షన్ సభ్యులు అయ్యావారురెడ్డి, ఎంపిటిసి రామచంద్రా రెడ్డి, సయ్యద్ అమీర్, రఘునాథరెడ్డి, నాగేశ్వర రావు, శంకరయ్య, శ్యామద్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సగినాల శివశంకర్, హరినాధ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

'గంగనపల్లి'కి కవిశిఖామణి బిరుదు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఈనెల 18న ఆదివారం మహతీ సాహితీ కవి సంగమం వారు నిర్వహించే కవి సమ్మేళనం కార్యక్రమంలో కవిశిఖామణి బిరుదును అందుకోనున్నట్లు రాజంపేటకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు, కవి గంగనపల్లి వెంకటరమణ తెలిపారు. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ కు చెందిన మహతీ సాహితీ కవి సంగమం అధ్యక్షులు డాక్టర్ అడిగొప్పుల సదయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. కవి సంగమం ఆధ్వర్యంలో గత నాలుగు నెలల నుంచి రోజుకొక్క కవిత చొప్పున వంద కవితల పండుగ కార్యక్రమంలో తాను పాల్గొని వంద పద్య కవితలను రచించారని వివరించారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులు హైదరాబాద్ వేదికగా రవీంద్రభారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి వంద కవితల పండుగను విజయవంతం చేసిన 51 మంది కవులకు కవి శిఖామణి బిరుదులను ప్రదానం చేయనున్నారని, వారిలో తాను ఒకరని తెలిపారు.

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు అర్షద్ అహ్మద్

పెట్రోల్ పోసుకుని యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-రాయచోటి

కలెక్టర్‌కు ఎన్ని అర్జీలు పెట్టిన రాయచోటి తహశీల్దార్ కార్యాలయంలో న్యాయం జరగడం లేదని మనస్థాపం చెంది పట్టణానికి చెందిన బాధితుడు అర్షద్ అహ్మద్ బుధవారం పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యయత్నం చేసుకోవడానికి ప్రయత్నించగా వెంటనే అక్కడున్న రెవెన్యూ అధికారులు, స్థానికులు అడ్డుకున్నారు. తన తండ్రి సులేమాన్ రెవెన్యూ అధికారులు చుట్టూ తిరిగి తిరిగి మరణించాడుని, తాను కూడా ఆత్మహత్య చేసుకుంటున్నానని బాధితుడు అవేదన వ్యక్తం చేశారు. రిపోర్ట్ రాయకుండా అర్ఐ, విఆర్ఒ, రెవెన్యూ అధికారిలు తిప్పుకుంటున్నారని బాధితుడు ఆరోపించారు. తన తండ్రి పేరు మీద ఉన్న 75 సెంట్ల స్థలంను ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా అబుబకర్, ఖాదర్ బాషా అనే వ్యక్తుల పేర్ల మీద రెవెన్యూ అధికారులు ఎక్కించరని అవేదన వ్యక్తం చేశారు. రాయచోటి మండల పరిధిలోని గునిగుంట్ల రోడ్డు సర్వే నెంబర్ 800లో గతం 30 సంవత్సరాల నుంచి తన తండ్రి అయిన సులేమాన్ పేరు మీద 75 సెంట్ల స్థలం ఉందని తెలిపారు. రెవెన్యూ రికార్డు ప్రకారం గత 30 సంవత్సరాల నుంచి 1బి, అడంగల్, అర్ఎస్అర్,10 వన్లు తన తండ్రి సులేమాన్ పేరు మీద ఉందని తెలిపిన బాధితుడు తెలిపారు. గతంలో విచారణ చేసి 75 సెంట్ల స్థలం సులేమాన్‌దేనని విచారణ చేసి ఎండార్స్‌మెంట్ గత తహశీల్దార్ కూడా ఇచ్చారని తెలిపారు. ఇటువలే కాలంలో స్పందనలో అర్జీ ఇచ్చి వచ్చి 10 రోజుల అవుతున్నా తనకు న్యాయం జరగడం లేదని అవేదన వ్యక్తం చేశారు.స్పందన అర్జీని రెవెన్యూ అధికారులకు ఇచ్చిన కూడా రేపు, రేపు అని 10 రోజుల నుంచి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పి, ఎలక్షన్ కోడ్ వచ్చే లోపు రాసి ఇస్తాం అని చెబుతున్నరని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు అర్షద్ అహ్మద్ అవేదన వ్యక్తం చేశారు.

అక్రమంగా తరలిపోతున్న మట్టి

- **ఉచిత మట్టితో రూ.లక్షలు గడిస్తున్న అక్రమార్కులు**
- **నిద్రమత్తులో అధికార యంత్రాంగం**

ప్రజాశక్తి-వాల్మీకిపురం

కొందరు అక్రమార్కులు చెరువుల్లో మట్టిని తరలిస్తూ.. లక్షలు గడిస్తున్నా.. అధికార యంత్రాంగం పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంపై సర్వత్రా విమర్శలు చోటు చేసుకొంటున్నాయి. మండలంలోని జర్రావారిపల్లి చెరువులో అక్రమార్కులు జెసిబితో ట్రాక్టర్లు పెట్టి దాదాపు రోజుకు 50 నుంచి 80లోడ్ల వరకు అక్రమంగా మట్టిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. చెరువుల్లో మట్టిని ఉచితంగా తీసుకెళ్లి ఇష్టానుసారంగా అమ్ముకుంటూ లక్షలు గడిస్తుండడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఇటు పాలకులు.. అటు అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో మామూలు చేరిందా.. లేక రాజకీయ పలుకుబడితో రాజ్యమేలుతున్నారే అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. చెరువుల్లో మట్టిని తీసేందుకు పంచాయతీకి చెల్లించాల్సిన నామమాత్రపు రుసుము కూడా చెల్లించకుండా అక్రమార్కులు అక్రమంగా మట్టిని తరలిస్తూ లక్షలు గడిస్తున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కుల భరతం పట్టాలని, అక్రమ మట్టి రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న అక్రమార్కులు

నాయకులతో మాట్లాడుతున్న డాక్టర్ ఇక్బాల్ అహ్మద్

'సిద్ధం' సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కలికిరి

మేము సిద్ధం సభను విజయవంతం చేయాలని ముస్లిం మైనార్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్అహ్మద్ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కలికిరి మండలం మహల్ గ్రామంలో బుధవారం సాయంత్రం సర్పంచ్ తస్లీమా రియాజ్ ఆధ్వర్యంలో వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇక్బాల్ అహ్మద్‌ఖాన్ పాల్గొని మాటాడారు. ఈనెల 18న అనంతపురం జిల్లాలోని రాప్తాడు గ్రామంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సిద్ధం భారీ బహిరంగ సభకు ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో యువనాయకులు జాహిద్ పాల్గొన్నారు.

వీరబల్లి తహశీల్దార్‌గా కె.వి.శ్రీనివాసులు

ప్రజాశక్తి-వీరబల్లి

వీరబల్లి తాసిల్దార్‌గా కె.వి శ్రీనివాసులు బుధవారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఈయన నంద్యాల కలెక్టరేట్‌లో ఎఒగా విధులు నిర్వహిస్తూ సార్వ త్రిక ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో భాగంగా బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ తాసిల్దార్‌గా పనిచే స్తున్న మహేశ్వర్‌రెడ్డి ఉద్యోగొన్నతి మీద కర్నూలు జిల్లా డోన్‌కు ఆర్డీవోగా వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లా డుతూ మండల రెవిన్యూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఎన్నికల నిబంధ నలను విఆర్‌ఒలు, రెవిన్యూ సిబ్బంది తప్పక పాటించాలని కోరారు.

26న నలవీర గంగాభవాని జాతర

ప్రజాశక్తి-మదనపల్లి

ఈనెల 26న సిటిఎం లో వెలసిన నలవీర గంగాభవాని జాతర నిర్వహిస్తున్నట్లు సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి తెలిపారు. బుధవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 24న శనివారం ఉదయం మూల విరాట్‌కు పంచామృతాభిషేకంతో జాతర ప్రారంభం అవుతుందని అన్నారు. 25న ఆదివారం అమ్మవారి ఊరేగింపు నిర్వహించి 26న రాత్రి తిరుణాల, ఊరేగింపు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 27న పగలు తిరుణాల, 28న దోపు తిరుణాలతో గంగ జాతర పూర్తవుతుందని పేర్కొన్నారు 28 నుంచి మార్చి 3 వరకు ఎద్దుల పరస నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో వెలుగు చంద్ర, మహేష్, దేవరాయలు, వీర ప్రతాప్ శివారెడ్డిలు పాల్గొన్నారు.

నేడు నాలుగో విడత 'వైఎస్ఆర్ ఆసరా'

ప్రజాశక్తి- బి.కొత్తకోట

నగర పంచాయతీ కార్యాలయం ఆవరణంలో గురువారం వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్.మనోహర్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్ అహ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆధ్వర్యంలో ఆసరా నాలుగో విడత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డ్వాక్రా మహిళలకు ఆర్థిక స్వాలంబనకు ముఖ్యమంత్రి జగన్ పెద్దపీట వేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమానికి మహిళలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

పంటల బీమాకు ఇకెవైసి తప్పనిసరి

- జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

ప్రజాశక్తి-కలికిరి

పంటలబీమా పొందేందుకు రైతులు ఇకెవైసి తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. బుధవారం మండలం గుట్టపాలెం గ్రామంలో ఆర్‌బికెని ఆకస్మికంగా తనిఖీ చేసి ఇ-పంట నమోదు, ఇకెవైసి తక్కువగా ఉన్నందువలన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం వంద మంది రైతు లు ఇంకా ఇకెవైసి చేయించు కోవాల్సి ఉందని, పిఎం కిసాన్ ఇకెవైసి 57 మంది రైతులు ఇంకా చేయించుకోవాలని తెలిపారు. గురువారం వరకు మాత్రమే గడువు ఉందని, గడవులోపు ప్రతి ఒక్కరూ వెంటనే ఇకెవైసి పూర్తి చేయించు కోవాలని తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకిపురం ఎడిఎకె వాణిశ్రీ, ఎఒ మమ తారెడ్డి, ఆర్‌బికె సిబ్బంది పి.రాజేష్, రైతుల పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మొలకలచెరువు

నాగరాజుకు ఆర్థిక సాయం అందిస్తున్న త్యాగరాజు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిడిపి కార్యకర్త నాగరాజుకుకు బుధవారం బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తి కొండ త్యాగరాజు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ములకల చెరువు మండలం, పాత మొలకలచెరువు దళిత వాడకు చెందిన నాగరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న త్యాగరాజు స్వగృహానికి చేరుకొని ఆర్థిక సాయం అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్లు సిద్దవరం ప్రసాద్, సిద్దా భాస్కర్ నాయుడు, పార్లమెంట్ మహిళా కార్యనిర్వహక కార్యదర్శి గంగాదేవి పాల్గొన్నారు.

29 మంది ఉద్యోగాలకు ఎంపిక

పీలేరు: పీలేరు ఎంజెఆర్ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జరిగిన జాబ్ మేళాలో 29 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల చైర్మన్ అవినాష్ కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌కు చెందిన సూర్య టెక్ సొల్యూషన్స్ ప్రాజెక్ట్ మేనేజర్ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ మేళాలో 92 మంది విద్యార్థులు హాజరు కాగా గ్రూప్ డిస్కషన్, ముఖాముఖిలో 29 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక య్యారని చెప్పారు. వీరు ఏడాది రూ.4 లక్షలు వేతనం అందుకుంటారని ప్లేసెమెంట్ ఆఫీసర్ సందీప్ రెడ్డి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రెడ్డి అభినం దించారు. రానున్న రోజుల్లో మరిన్ని మల్టీ నేషనల్ లెవెల్ కంపెనీలను మన కళా శాలలో ప్రాంగణ ఎంపికలు జరప బోతున్నట్టు కళాశాల చైర్మన్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జిలు రెడ్డి ఖాసీం, చామర్తి రవి, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయ జిల్లా ప్రధాన న్యాయమూర్తి : కడప వారి కోర్టులో

A.S.No. 16/2022

1. డి.రామక్రిష్ణయ్య.
2. డి.రామమోహన్ @ రామానాయుడు.

...అప్పీలెంట్లు

Vs

1. బి.గంగాధర్ & 5 మంది ఇతరులు.

...రెస్పాండెంట్లు

పై అప్పీలులో రెస్పాండెంట్లు నెం.4 నుండి 6ల వరకు పత్రికా ముఖముగా నోటీసులు

To,
R4. శ్రీమతి కోలా త్రివేణి, W/o కె.సుబ్బరాయుడు, గృహిణి.
R5. శ్రీమతి దుగ్గినేని రెడ్డెమ్మ, W/o డి.ఈశ్వరయ్య, గృహిణి.
R6. దొడ్డపనేని రేణుక, D/o కీ.శే. డి.రామచంద్రయ్య, హిందూ,
అందరి నివాసం సరస్వతిపురం, రాజంపేట (టౌన్&పోస్టు), ప్రస్తుతం అన్నమయ్య జిల్లా.

అనుమీరు 4 నుండి 6 రెస్పాండెంట్లుగా మరియు ముగ్గురి మీద, పై అప్పీలెంట్లు, పై అప్పీలును సలిపియున్నారు. సదరు అప్పీలు మీ యొక్క హాజరుకు గాను 04-03-2024వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 4-3-2024 వ తేదీ ఉ.గం.10.30ని॥లకు రాజశ్రీ పై కోర్టు నందు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్న యెడల, కోర్టు వారికి తెలుపుకొనంతట,పై అప్పీలును మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

తేది: 15/2/2024

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ,
వకీలు, కడప.

బిసిలకు రాజ్యాధికారం కల్పించింది ఎన్‌టిఆరే : 'నల్లారి'

ప్రజాశక్తి-కలికిరి

మాట్లాడుతున్న నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి

బిసిలకు రాజ్యాధికారం కల్పించింది మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టి.రామారావేనని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం కలికిరి హేమాచార్య కల్యాణ మండపంలో జరిగిన జయహో బిసి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కిషోర్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి రాగానే బిసిల రక్షణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామని, టిడిపి ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలలో బిసి చట్టం ఒకటని ఇది బిసిల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని అన్నారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పిస్తూ, బిసిలకు ప్రాతినిధ్యం వహించడానికి రాజ్యాధి కారంకోసం అగ్ర తాంబూలం అందించింది ఎన్‌టిఆరేనని అన్నారు. అనంతరం బిసిలకు సామాజిక పరంగా, ఆర్థికపరంగా ప్రాధాన్యత నిచ్చి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది చంద్రబాబు మాత్రమేనన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో బిసిలపై దాడులు, వేధింపులతో అధికారంలేక అణగదొక్క బడుతున్నారని కనీసం కార్యాలయంలో కూర్చోవడానికి కుర్చీలు లేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. 34శాతం ఉన్న రిజర్వేషన్లను కుదించి 24 శాతం చేసి ప్రాతినిధ్యం వహించే అవకాశం లేకుండా చేయడం దుర్మార్గమని అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బిసిల రక్షణ, సంక్షేమంకోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఆ ఉద్దేశంతోనే చంద్రబాబు మేనిఫెస్టోలో పొందు పరిచారని అన్నారు. కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాసునూరు చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షులు వసంతల రాజా, మండల అధ్యక్షులు నిజాముద్దీన్, జనార్దన్ గౌడ్,మండల ఉపాధ్యక్షులు వైజాగ్ బాషా, వేంపల్లి అబ్దుల్ ఖాదర్, బెస్త సాధికార కమిటీ అధ్యక్షులు ముంబై దుర్గా, మూర్తి, వాటర్ షెడ్ రవి, సహదేవ రెడ్డి, మాలతి, మున్వర్, సైపుల్లా, రహంతుల్లా, వేణుగోపాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి :'గడికోట'

పద్మావతమ్మ రహదారిని ప్రారంభిస్తున్న శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-సంబేపల్లి

మండల పరిధిలోని గుట్టపల్లె వీరాంజనేయస్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిద్ది అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రూ1.19 కోటఎఐడిడి నిధులతో గుట్టపల్లె రామకృష్ణారెడ్డి నగర్ నుంచి బావులకాడపల్లి అనుసంధానంగా శ్రీ వీరాంజనేయ దేవస్థానం వరకు నిర్మించిన పద్మావతమ్మ రహదారిని ప్రారంభించారు. అనంతరం డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు చిదంబర్ రెడ్డి, క్రియేటివిటీ అండ్ కల్చరల్ బోర్డ్ మెంబర్ నిర్మల, మండల కన్వీనర్ ఉదయ్ కుమార్‌రెడ్డి, మండల జెసిఎస్ కన్వీనర్ వెంకటరమణారెడ్డిలతో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కడియాల వాండ్లపల్లెకు చెందిన రెడ్డెమ్మ మనుమరాలి కేశఖండన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లా డుతూ ప్రసిద్ధి చెందిన గుట్టపల్లె వీరాంజనేయస్వామి ఆలయం దినది నాభి వృద్ధి చెందుచుండడం హర్షణీయమన్నారు. ఆలయ అభివృద్ధికి తవ ఎవంతు సహకారం అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పొత్తూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ పాల వెంకటరమణనాయుడు, మండల వ్యవ సాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, మాజీ ఎంపిటిసి సుధాకర్‌లు, నాయుడు, ఉపసర్పంచ్ లక్ష్మీదేవి, రాళ్లపల్లె రవీంద్రనాయుడు, దండు నరసింహారెడ్డి, ఎంఎస్‌నాయుడు, కంబెళ్ళ ఆంజనేయులు, నారా శ్రీనివాసులు నాయుడు, నారా సిద్దయ్య నాయుడు,ఆంజనేయులు నాయుడు పాల్గొన్నారు.

ప్రజల ప్రాణాలతో ప్రభుత్వం చెలగాటం : టిడిపి

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఇంటింటి ప్రచార కార్యక్రమంలో టిడిపి నాయకులు

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం కల్తీ మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలను తీస్తుంటే ఆ మత్తు వైసిపి నాయకులకు ఎక్కుతోందని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం నిమ్మనపల్లి మండలం బండ్లపై పంచాయతీలో స్థానిక టిడిపి నాయ కులతో కలసి బాబు ష్యూరిటి-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళ వారం విశాఖపట్నంలో వైసిపి నేత వైవి సుబ్బారెడ్డి చేసిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ అనే వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు అయినప్పటికీ, రాష్ట్రానికి రాజధాని నిర్మించుకోలేని అసమర్థ ప్రభుత్వం వైసిపిదేనని మండిపడ్డారు. ఎపికి ప్రత్యేక రాజధాని కావాలంటూ గతంలో టిడిపి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించి నిర్మాణ పనులను మొదలెట్టగా వైసిపి కూడా అంగీకరించిందని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ విషయంలో వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అమరావతిలోని పేద ప్రజల కష్టాలను, భూములిచ్చిన రైతుల నష్టాలను కనీసం పట్టించుకోలేదంటూ మండిపడ్డారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఆర్‌టిసి బస్సులో ఉచిత ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు, 18 ఏళ్లు నిండిన ప్రతి మహిలకు రూ.1500లు, బడిలో చదివే ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.15వేలు, రైతుకు సంవత్సరానికి రూ.20వేలు అందించనున్నట్లు తెలిపారు. డిగ్రీ చదివిన యువతకు నిరుద్యోగ భృతి క్రింద నెల నెల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. సంక్షేమ పాలన కోసం టిడిపిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మావతమ్మ, లక్ష్మన్న, వెంకటరమణ, నరసింహులు, నరేంద్ర, దొరస్వామి, శ్రీకాంత్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్ భూములను దోచుకుంటే సహించం

- దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

మాట్లాడుతున్న జయచంద్రారెడ్డి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సొంత ప్రయోజనాల కోసం యాత్ర-2 సినిమా తీసిన దర్శకుడు మహీ వి.రాఘవకు స్టూడియో నిర్మించడం కోసం ఆంధ్ర ఊటీగా పేరుగాంచిన హార్సిలీ హిల్స్‌లో రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని అప్పనంగా దారా దత్తం చేయాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదని, తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి నేత దాసిరిపల్లి జయచంద్రరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక టిడిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి తలమానికమైన పర్యాటక ప్రాంతం హార్సిలీ హిల్స్‌లోని 517/1 సర్వే నెంబర్లో రాజకీయ లబ్ధి కోసం ఓ డైరెక్టర్ తో సినిమా తీయించి అతనికి సొంత స్టూడియో నిర్మించుటకు కోట్ల రూపాయలు విలువ చేసే విలువైన భూమిని దారాదత్తం చేయాలని చూడడం దుర్మార్గమైన చర్యని అన్నారు. జిల్లాలోని చెప్పుకోదగ్గ పర్యాటక ప్రాంతం హార్సిలీ హిల్స్ ఒకటేనని అఆన్నరు. రాయలసీమపై మీకు అంత అభిమానం ఉంటే, అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి వుంటే హార్సిలీ హిల్స్ కొండ కింద భాగంలో తన సొంత భూమి ఏడున్నర ఎకరాలు లాంగ్ లీజుకు ఇస్తానని మీరు అక్కడ స్టూడియో నిర్మించుకోవచ్చునని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తన నిర్ణయాన్ని మార్చుకోవాలని అన్నారు. ప్రభుత్వం మొండి వైఖరి అవలంబిస్తే రాబోయే కాలంలో టిడిపి అధినేత చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ జిఒను రద్దు చేస్తామని తెలిపారు.

అమరవీరులకు ఘన నివాళి

కొవ్వొత్తులతో జవాన్లకు నివాళి అర్పిస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

ప్రజాశక్తి-మదనపల్లి

పుల్వామా ఘటనలో అసువులు బాసిన వీర జవాన్లకు మిట్స్ ఇంజినీరింగ్ విద్యార్థులు కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు. బుధవారం మదనపల్లె సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విద్యార్థులు కాప్స్ బ్లాక్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ మన దేశంలో భారతీయ సైనికులపై జరిగిన పుల్వామా దాడికి నిరసనగా ఈ బ్లాక్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురాలో కారుతో ఆత్మాహుతి బాంబు దాడి చేసి 40 సిఆర్‌పిఎఫ్ సైనికులు మరణించారని అన్నారు. ఈ దాడులకు నిరసనగా భారత ప్రభుత్వం పుల్వామా దాడిలో చిరస్మరణీయులైన భారతీయ సైనికుల ఆత్మశాంతి కోసం ఈ బ్లాక్ డే ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌సిసి విద్యార్థులు, సైనికుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలపాటు మౌనం వహించి క్రొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎ విభాగాధిపతి డాక్టర్ గీతాదేవి, ఎన్‌సిసి లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్‌కుమార్, ఎన్‌సిసి కేడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

సూర్యప్రభ, చంద్రప్రభ వాహనంపై స్వామివారు

మండలంలోని కోసవారిపల్లెలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటరమణస్వామి ఆలయంలో ఆరు రోజులుగా వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. టిటిడి ఆధ్వర్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ఉప ప్రధాన అర్చకులు కృష్ణప్రసాద్ భట్టార్, అర్చకులు రమేష్‌బాబులు శ్రీనివాసుని సూర్య ప్రభ, చంద్ర ప్రభ వాహనాలపై ప్రత్యేక అలంకరణ చేశారు. సాంప్రదాయబద్ధంగా మేళా తాళా లతో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులకు స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసా దాలను అందించారు. టిటిడి ధర్మ ప్రధాన పరిషత్ ఆధ్వర్యంలో రాత్రి హరికథ, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలుతో భక్తులను అల్లరింప చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ వరలక్ష్మి, ఎఇఒ గోపీనాథ్, ఇన్స్‌పెక్టర్ దీక్షిత్ కుమార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - మైదుకూరు

విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అప్పుడే ప్రమా దాలకు తావు ఉండదని మైదు కూరు ఆర్‌టిసి డిపో మేనేజర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక కెజిబివి పాఠశాల విద్యార్థినులు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే క్షేమంగా వారివారి గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని తెలిపారు. వ్యాసరచన పోటీలో ప్రతిభ కనబరిచిన ఐదు మంది విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. కడప రోడ్డులోని జడ్పీ పాఠశాలలో విద్యా ర్థులకు వక్తృత్వ పోటీలు, ఎంపిపి పాఠశాలలో డ్రాయింగ్ పోటీలు నిర్వహిం చారు. ఆర్‌టిసి సిబ్బంది విజయమ్మ, సుబ్బయ్య, లక్ష్మయ్య, అమ్మ సేవా సంస్థ ప్రతినిధి వాగ్దాడం శివశంకర్, నెహ్రూ కేంద్ర వాలంటీర్ సురేంద్రపాల్గొన్నారు.

పులివెందుల రూరల్ : రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని పులివెందుల ఎంవిఐ ప్రసాద్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. 35వ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం పులివెందులలోని చైతన్య డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నారాయణరెడ్డి, అధ్యాపకులుపాల్గొన్నారు.

గాయత్రికి జ్ఞాపికను అందిస్తున్న హెచ్‌ఎం హరినాథ్

రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్‌కు గుండ్లూరు విద్యార్థిని

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ఈ నెల 12 వ తేదీన రాయచోటి జిహెచ్ఎస్ డైట్ జరిగిన జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ మనాక్‌లో గైడ్ టీచర్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు సంజీవ ప్రసాద్ ఆధ్వర్యంలో గుండ్లూరు జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి యస్.గాయత్రి రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరినాథ్ విద్యార్థినిని అభినందించి జ్ఞాపికను అందజేశారు. భవిష్యత్తులో విద్యార్థులందరూ కష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి మన దేశానికి సేవ చేయాలన్నారు. పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కోరారు. కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది నాగలక్ష్మమ్మ, కృష్ణంరాజు, కృష్ణా చారి, రాఘవులు, ప్రశాంతి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి

ప్రజాశక్తి-పెద్దమండ్యం

నిరుపేదల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని హౌసింగ్ డిఇ శ్రీహరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రెటరీ, విఆర్‌ఒలు, ఆరోగ్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో ఎంపిడిఒ వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో ఆరోగ్యశ్రీ వ్యయాన్ని 5లక్షల నుంచి 25 లక్షల వరకు పెంచిందని అన్నారు. హౌసింగ్ లేఅవుట్‌లో రిజిస్ట్రేషన్ చేయాలని, కుల గణన పూర్తిస్థాయిలో చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి శ్రీధర్ రావు, ఎఒ వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర ప్రసాద్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి, భవాని, బాలాజీ నాయక్, గణేష్ ,పవన్ కుమార్, బావాజీ, పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్,శైలజ, నీలిమ పాల్గొన్నారు.

వెండి దీపాలు వితరణ

ప్రజాశక్తి-రాయచోటి

శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి దేవస్థానానికి కర్ణాటక రాష్ట్రానికి చెందిన హెచ్‌ఆర్. వసంతకుమార్, ఉమాలు వెండి దీపాలు బహుకరించారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి డివి.రమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభం పునఃప్రతిష్టాపన

ధ్వజ స్తంభాన్ని ప్రతిష్టిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

స్థానిక ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మల్లయ్య కొండపై వెలసిన శ్రీ భ్రమరాంబిక మల్లి కార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో పురాతన దీపపు ధ్వజ స్తంభం, ఆలయ శిలా శాసనాలను పునః ప్రతిష్ఠించారు. ఆలయ పునఃనిర్మాణంలో భాగంగా వీటిని తొలగించారు. శివరాత్రి మహోత్సవాల నేప ధ్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి వీటిని ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో ఇఒ రమణ , చైర్మన్ కెఆర్ మల్‌రెడ్డి, పూజారులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రావూరి టెక్ ప్రయివేట్ లిమిటెడ్‌తో 'మిట్స్'ఒప్పందం

ప్రజాశక్తి-మదనపల్లి

ఒప్పంద పత్రాలను తీసుకుంటున్న కుసుమ

మదనపల్లె సమీపంలో మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్(డేటా సైన్స్) వారు బెంగుళూరుకు చెందిన రావూరి టెక్ ప్రయివేట్ లిమిటెడ్ వారితో అనుబంధ ఒప్పందం కుదర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆ కంపెనీ సిఇఒ వినోద్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రామనాథన్‌లు ఒప్పందాలపై సంతకాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కళాశాలలోని విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ ప్రాజెక్ట్ వర్క్, ట్రైనింగ్, వర్క్‌షాప్‌లు కంపెనీ ద్వారా కళాశాలలో నిర్వహించేందుకు మంచి అవకాశమని అన్నారు. కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ కుసుమ, అధ్యాపకులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

తండ్రి ఆచూకీ తెలపాలని కర్ణాటక మహిళ వినతి

ప్రజాశక్తి-రామసముద్రం

తండ్రి చిత్రాన్ని చూపుతున్న సరస్వతి

తన తండ్రి ఆచూకీ కొరకు వెతికివెతికి అలసిపోయి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసులను ఆశ్రయించినట్లు కర్ణాటక రాష్ట్రానికి చెందిన సరస్వతి అనే మహిళ పేర్కొన్నారు. కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపురం జిల్లా, ముంగానపల్లి హోబిలి ఎం.గొల్లపల్లి గ్రామానికి చెందిన తన తండ్రి కె.ఎస్.శ్రీరా ములు (65) గత సంవత్సరం క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని బత్తలపల్లి పోలీస్‌స్టేషన్‌లో అప్పట్లో పిర్యాదు చేయగా అక్కడి పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని అన్నారు. తండ్రి ఆచూకీ లభ్యం కాకపో వడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తన తండ్రి ఆచూకీ లభ్యమయ్యే అవకాశం ఉంటుందని ఆశతో మదనపల్లె నియోజకవర్గంలోని రామసముద్రం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

వేర్వేరు చోట్ల 25 లీటర్ల నాటుసారా స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

రెండు వేర్వేరు చోట్ల 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామక్రిష్ణారెడ్డి తెలిపారు. మండలంలోని బాలయ్య గారి పల్లి పంచాయతీలో నాటుసారా కలిగి ఉన్నట్లు సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో మండలంలోని బాలయ్య గారిపల్లి పంచా యతీ సమీపంలో కుమ్మరి సుబ్బయ్య వద్ద 13 లీటర్ల నాటుసారా కలిగి ఉండడం గమనించి స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. బాకివానివడ్డేపల్లి సమీపంలో 12 లీటర్ల నాటు సారాను కలిగివున్న కుమ్మరి కృష్ణయ్యను అదుపులోకి తీసుకొని 12 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు.ఈ రెండు దాడులలో సుమారు 25 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుళ్ల రమేష్ కుమార్, హరిబాబు, పోలీస్ సిబ్బంది మహమ్మద్ యునెస్, తాతయ్య యోగేష్, మునిరాజా హోంగార్డ్స్ నాగిరెడ్డి గురవయ్య, డ్రైవర్ రమేష్‌బాబు పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-బి.కొత్తకోట

అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలిస్తున్న ఓ వ్యక్తిని బి.కొత్తకోట పోలీసులు అరెస్టు చేశారు. సిఐ ఎన్.సూర్యనారాయణ తెలిపిన వివరాల మేరకు.. కర్ణాటక మద్యం అక్రమ రవాణాపై అందిన ముందస్తు సమా చారం మేరకు బి.కొత్తకోట మండలం, గట్టు బస్టాండ్ వద్ద నాయనబావి పంచాయతీ రెడ్డివారి పల్లెకి చెందిన ఎం.కేశవరెడ్డి కుమారుడు మరిమిరెడ్డి అరవేంద్రరెడ్డిని అదు పులోకి తీసుకొని కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనం తరం నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఇతనిపై గతం లోనూ పలు కేసులు ఉన్నాయని సిఐ వెల్లడించారు.